# ముచ్చట

- కొత్తపల్లి ఉదయబాబు

"పైన మడతమంచం వేసి పక్క, దిండు ఏర్పాటు చేసాను. నేను వంటిల్లు సర్ది వచ్చేస్తాను. మీరు అంతలోనే గుర్రు పెట్టేయకండి. మీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి'' అంది అరవింద.

రాత్రిపూట భోజనం పూర్తయి లేచిన నేను ఆ మాటలకు 'ఊ' కొట్టి తుండు కప్పుకుని డాబా మీదకు చేరాను.

వైశాఖ పౌర్ణమి కావడంతో వెన్నెల చీర కట్టుకుంది నేలంతా. డాబా మీదకు పెంచిన సన్నజాజి, విరజాజి, పందిరి మల్లెలు విచ్చుకుని వీస్తున్న చల్లని గాలి ఆ పరిమళాలతో ఒక విధమైన మత్తుని కలిగిస్తోంది.

భగవంతుడు నాకు ఇచ్చిన వరం నిద్ర. ఆదేం అదృష్టమోగానీ నా ఇంట్లో అయినా, ఏ కొత్త ప్రదేశంలో అయినా నాకు నిద్ర పిలిస్తే పలుకుతుంది. నేను ఎంత తొందరగా నిద్ర పోగలనంటే అరవింద ఏదైనా చెప్పడం మొదలుపెట్టిన అయిదు వాక్యాలు పూర్తి కాకముందే నిద్రపోగలను.

"నా ఖర్మ. కడుపులో ఉన్న కష్టం కడుపారా చెప్పుకుందామన్నా వినే దిక్కులేదు కదా నా ప్రాణానికి'' అని అరవింద విసుక్కోవడం తనకి, విని నవ్వుకోడం నాకు అలవాటైపోయింది.

ఆ ప్రశాంత అద్భుత వాతావరణంలో వెల్లకిలా మంచంమీద పడుకుని పూర్ణచంద్రబింబం చూస్తున్న నాకు నీహారిక, పవన్‌ల ముఖాలే కనిపించసాగాయి.

టెన్త్ పబ్లిక్ పరీక్షలు మార్చిలో జరిగి ఏప్రియల్ నెలాఖరుకి రిజల్టు ప్రకటించడంతో ఇంటర్ ఫస్టియర్ రాజమండ్రిలో నీహారిక చదువుతున్న రెసిడెన్షియల్‌లోనే పవన్‌ని కూడా జాయిన్ చేసేసి వచ్చాను రెండురోజుల క్రితమే.

"అమ్మయ్య! మెలకువగా ఉన్నారా? అప్పుడే నిద్రలోకి ఎక్కడ జారుకున్నారో అనుకుంటూ కంగారుగా వచ్చాను. ఏమిటో ఈ చదువుల పేరు చెప్పి పిల్లలు దూరంగా వెళ్లిపోతే ఏదో వెలితిగా ఉందండీ. నాకైతే వాళ్ళని తిరిగి తెచ్చేసుకోవాలని ఉంది. ఏమిటో ఊపిరి ఆడనట్టుగా విసుగ్గా వుంటోంది'' అరవింద కంఠం గాద్గదికంగా అయింది.

నాకు అర్థమైంది. ఆమె కళ్ళ నీళ్ళు పెట్టుకుందంటే అవతలివాడు ఎంత కఠినాత్ముడైనా గుండె కరిగిపోవాల్సిందే. అటువంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే టాపిక్ డైవర్ట్ చేయడం మంచిది.

"ఇంతకీ ఏమిటోయ్! ఏదో అర్జంట్ విషయం మాట్లాడాలన్నావు? అప్పుడే అరగంట నిద్ర వేస్ట యిపోయింది'' అన్నాను కావాలని ఆవులిస్తూ.

"మీ నిద్ర బంగారంగానూ. ముందు లేచి కూర్చోండి. అలా అయితేనే మాట్లాడతాను.''

నేను లేచి కూర్చోక తప్పలేదు.

"నేను అడిగేది విని మీరు కోప్పడరుగా!'' గారంగా అడిగింది నా భుజంమీద చేతులు ఆన్చి, నా ముఖానికి తన ముఖం దగ్గరగా చేర్చి.

"ఊహూ కోప్పడను.''

"నాకు...నాకు ఇంట్లో ఏమీ తోచడంలేదండీ. నేను ఏదైనా కాన్వెంట్లో పని చేస్తాను'' అంది గోముగా.

"ఎందుకు అరూ! సుఖాన వున్న ప్రాణం దుఃఖాన పెట్టుకోవడం. ముఖ్యమైన విషయం అంటే ఇలాంటిదేదో ఉంటుందని నేను ఊహించాను'' తేలిగ్గా తీసిపారేసాను.

"అది కాదండీ. పిల్లలని బోలెడంత డబ్బు ఖర్చుపెట్టి పూరుకాని ఊరులో చదువులకు పంపాము కదా అని'' నసిగింది అరవింద.

"చూడు అరూ! డబ్బు సంపాదనకైతే నువ్వు వెంటనే ఆ ఆలోచన మానుకో. ఎందుకంటే నువ్వు సంపాదించే వెయ్యి రూపాయలు మన సంసార సముద్రంలో కాకిరెట్టలాంటిది. ఆ వెయ్యిలో రెండు వందలు మందులకి, రెండువందలు రిక్షాలకు, పోతే ఆరువందలు. నీ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంటు చీరలకు చాలదు. ఏమంటావ్?''

"అబ్బా! మొదలెట్టారా నస! మీకెప్పుడూ నా చీరలమీదే దృష్టి. నా మాట పూర్తిగా వినిపించుకోరేం. ఈ నా ముచ్చట పద్దెనిమిదేళ్ళక్రితంది. డిగ్రీ పూర్తయి కాన్వెంట్‌లో చేరి మూడురోజులైందో లేదో పెళ్లిచూపులంటూ పూడిపడి నా మెళ్ళో తాళికట్టారు. ఏ ముహూర్తాన కట్టారోగానీ సంవత్సరం తిరక్కుండానే సంవత్సరం తేడాలో మేము వున్నాం అంటూ పుట్టేశారా పిల్లలు. వాళ్ళని ఎల్‌కెజి నుంచి టెన్త్ పూర్తి చేయించేసరికి సగం మరలెలాగూ అరిగిపోయాయి. మిగతా సగం అరిగేలోపుగా నా ముచ్చట ఇప్పుడైనా తీర్చుకుందామని. ప్లీజ్...''

"చూడు అరవిందా! ఈనాడు విద్య పైసా పెట్టుబడిలేని వ్యాపారం. అయిదు సంవత్సరాలలో లక్షాధికారి, పదిహేనేళ్ళల్లో కోటీశ్వరుడిని చేయగలిగేది కేవలం విద్యా వ్యాపారం ఒక్కటే. అందుకే వంద గజాల స్థలంలో సందుకొక పాక పబ్లిక్ స్కూల్ , కాలనీకొక పెంకుటిల్లు శాంతినికేతన్, పేటకొక అకాడమీ, వార్డుకొక జూనియర్ కాలేజీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నిజంగా ఉద్యోగం ఏదీ దొరకక మగవారు ఈ వృత్తిని ఎంచుకుంటుంటే వారికన్నా పదాకులు ఎక్కువ చదివిన అధిక శాతం ఆడవాళ్ళు తమ తమ చిన్న చిన్న సరదాలు తీర్చుకోవడం కోసం, కొద్దిశాతం ఆడవారు భర్త దగ్గర ఆర్థిక స్వాతంత్ర్యం లేక, మరి కొద్ది శాతంమంది నిజమైన అవసరం కోసం సహాయార్థం ఈ వృత్తిలోకి వస్తున్నారు.

నిన్నటివరకూ టెన్త్ చదివిన అమ్మాయి మళ్ళీ సంవత్సరం వాళ్ళ పేటలోని కాన్వెంట్ ఎల్‌కెజి మిస్.

నెలకు అయిదువందల రూపాయలకు ఉదయం నుంచి సాయంత్రంవరకూ ఎనిమిది పీరియడ్స్ రెస్ట్ లేకుండా పనిచేయడానికి నిజమైన విద్యార్హతలతో యువత ఎగబడుతుంటే స్థానబలమో, ఆర్థిక బలమో, కుల బలమో ఉండి టెన్త్ పాసయి లేదా డిగ్రీ ఫెయిలయి ఏమాత్రం సంస్కారం లేనివాడు కాన్వెంటు ప్రిన్సిపాల్, డైరెక్టర్ అని తమకు తామే హోదాలు కల్పించుకుని తమ అస్థిత్వం నిలబెట్టుకోవడం కోసం స్థానిక రాజకీయ నాయకులను ఆశ్రయించి ఆహ్వానించి కాన్వెంటు ఓపెన్ చేసి పదేళ్ళు తిరక్కుండానే లక్షా

ధికారులు అవుతున్నారు. వేలకు వేలు జీతాలు సంపాదించుకుంటున్న ఉద్యోగస్థుల దగ్గర నుంచి పళ్ళమ్ముకునే వాళ్ళు, పూలమ్ముకునేవాళ్ళు, బట్టల ముకునేవాళ్ళు కూడా కాన్వెంటు చదువులకోసం ఎగబడుతున్నారు.

వందలకు వందలు కష్టార్జితం వీళ్ళ దగ్గర నుంచి గుంజి తన దగ్గర పనిచేసే టీచరుకు మరో వందరూపాయలు ఎక్కువిస్తే తనకొచ్చే లక్షలు ఎక్కడ కరిగిపోతాయోననే భయంతో సంవత్సరం గడిచాక వాళ్ళని తీసేసి కొత్తవారిని వేసుకుంటారు. నెలకు ఇద్దరు టీచర్లు చొప్పున మారుతూ వుండే ఏ టీచరూ పద్ధతికి అలవాటు పడక పిల్లలు యాంత్రిక పద్ధతిక్ అలవాటై యాంత్రికంగా బట్టీలు వేస్తారు తప్ప తమంత తాముగా ఆలోచించి అర్థం చేసుకునే స్థాయికి ఎదగలేకపోతున్నారు.

ఇది ఈవేళ్టి కాన్వెంట్ల పరిస్థితి. ఇంతకీ ఏ కాన్వెంట్లో చేరుదామని నీ ఉద్దేశ్యం?'' అడిగాను.

"అమ్మయ్యా! ఆపారా మీ సొద. ఇన్ని తెలిసిన వాళ్ళు మీరు మీ పిల్లల్ని మరి కాన్వెంట్లోనే ఎందుకు చేర్పించారు?''

"ఈవాళ సమాజమంతా పోటీ పద్ధతిన నడుస్తోంది. నలుగురిలోను నా పిల్లలు చులకన కాకూడదు. తెలివితేటలలో వారి వయసువారితో వారు సమానంగా ఉండాలనే కోరికతో అలా చేసాను.''

"అలా రండి దారికి. అందుకే మన పిల్లలు చదివిన కాన్వెంట్‌లోనే పని చేద్దామనుకుంటున్నాను. మొన్నోసారి ఆ కాన్వెంటు ప్రిన్సిపాల్ అడిగాడు మీలాంటి హౌస్‌వైఫ్స్ మా స్కూల్లో పనిచేస్తే మా స్కూలు స్టాండర్డ్ పెరుగుతుంది మేడమ్ అని. మీరేమంటారు?''

"నాకయితే ఏమాత్రం ఇష్టంలేదు. అలసిసొలసి ఇంటికి వచ్చే భర్తకి చక్కగా అలంకరించుకుని చక్కని కాఫీ ఇచ్చి, కమ్మటి భోజనం పెట్టి సరదాగా ఏ గుడికైనా వెళ్లి సంతోషంగా, ప్రశాంతంగా జీవనం సాగించాలనుకుంటుంది సగటు గృహిణి. కానీ దూరపు కొండలు నునుపు అనుకునే నీలాంటి స్త్రీలు అనుభవానికి వస్తేగానీ తెలుసుకోలేరు. ముందే చెబుతున్నా. నీ స్కూలు సమస్యలు, విశేషాలు ఏమీ కూడా నాతో చర్చించడానికి వీల్లేదు.

నా జాబ్ సమస్యలు చెప్పి నేను నిన్ను ఇబ్బంది పెడుతున్నానా?

లేదే! నేను ఇంటికి వచ్చేసరికి నువ్వు ఉద్యోగం చేస్తున్నట్లే నాకు అనిపించకూడదు. నీ టెన్షన్స్ నామీద చూపిస్తే వూరుకోను. ఆపైన నీ ఇష్టం'' సీరియస్‌గా, పదునుగా అన్న నా మాటలకు ముందు నిరుత్తరాలైనా తరువాత అంది అరవింద.

"అమ్మయ్య మీరు ఒప్పుకున్నారు. నా ముచ్చట ఇంత తొందరగా తీరుతుందనుకోలేదు. మా మంచి శ్రీవారు'' అంటూ ముసిరేసుకుంది నన్ను.

★★★



## ఇచ్ఛేశా

''ఈ నోటు అసలుదేనా?'' అయిదు వందల నోటిచ్చిన ఓ కష్టమర్ని అనుమానంగా అడిగాడు హోటల్ యజమాని.

దానికా కష్టమర్ ఇలా బదులిచ్చాడు ''అసల్దే సార్! నకిలీ నోటును వేరే హోటల్లో ఇచ్చేసాగా?''

## డోంట్‌వర్రీ

''నా పేరు నక్సలైట్ల లిస్ట్‌లో ఉందటే'' పొలిటీషియన్ సాపారావ్ భార్యతో భయం భయంగా అన్నాడు.

దానికా భార్యామణి చిద్విలాసంగా ఇలా అంది.

''డోంట్‌వర్రీ! ఒకవేళ మీరు కనుక పోతే మీ సీటు నాకే కదా ఇస్తారు!''

## అలవాటు

ఓ సినీ హీరోయిన్ చెల్లెలు కొత్తగా తానూ హీరోయిన్ అయ్యింది.

ఆమెని ఇంటర్వ్యూ చేస్తూ ఓ సినిమా విలేకరి ''మీరు కూడా మీ అక్కయ్యలా ఎక్స్‌పోజింగ్ చేస్తారా?'' అని అడిగాడు.

దానికామె ఇలా బదులిచ్చింది.

''నాకు నా చిన్నప్పట్నుంచి ప్రతి విషయంలోనూ మా అక్కతో పోటీపడి తనేం చేస్తే దానికి రెట్టింపు చేయడం అలవాటు.''


## అద్భుతం

ఓ పల్లెటూరి ఆసామి సిటీకొచ్చి తొలిసారిగా ఓ డబుల్ డెక్కర్ బస్‌లో పై పోర్షన్‌లో ఎక్కాడు.

సిటీలో పని ముగించుకుని తన పల్లెటూరికి తిరిగి వెళ్ళాక అతను తన భార్యతో ఇలా చెప్పాడు.

''సిటీలో అన్నీ అద్భుతాలేనే! అక్కడ బస్సులు డ్రైవర్ లేకుండానే నడుస్తాయి.''

- పరిమళా కిశోరి (మేడిబావి)




అరవిందకు ఆ రోజే ఇంటర్వ్యూ.

బూజు దులిపి అందంగా పాక్‌చేసి ఫైలులో పెట్టి ఇచ్చాను తన సర్టిఫికెట్స్.

వెళ్తుంటే నా పాదాలకు నమస్కరించింది అరవింద.

''విష్ యూ ఆల్ సక్సెస్. కానీ అరూ ముచ్చటగా సంసారం తీర్చిదిద్దుకోక నీకెందుకొచ్చిన అవస్థలోయ్!''

''అరె. మళ్ళీ అదే మాట అంటారు. నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించడం అంటే ఇదే. నన్ను 'ముచ్చటగా ఉద్యోగం చేసుకొమ్మని ముద్దుగా ఆశీర్వదించి పంపండి'' అంది గారాలు పోతూ.

నేను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను.

అరవిందను కాన్వెంటు దగ్గర దింపేసి నేను బ్యాంకుకు బయలుదేరాను.

తన ఇంటర్వ్యూ ముచ్చట్లు తెలుసుకోవాలని సాయంత్రం ఆఫీస్ వర్క్ పూర్తి చేసేసుకుని తొందరగా బయలుదేరాను ఇంటికి.

***

నేను ఇంటికి చేరేసరికి శరత్కాలపు వెన్నెలలో విరిసిన బీరపువ్వులా తళతళా మెరిసిపోతోంది అరవింద.

''వెళ్లి స్నానం చేసివస్తే టిఫిన్ పెట్టేస్తా'' అంది చిరునవ్వుతో.

చేతిలో పూలు ఆమెకు అందించి స్నానంచేసి ఫ్రెషప్ అయి వచ్చాను.

ఒక హాట్ బాక్స్‌నుంచి వేడి వేడి పుల్కాలు, కర్రీ, నిమ్మరసం పిండిన వెజిటబుల్ సలాడ్ వడ్డించింది.

అసలే ఆకలి మీద ఉన్నానేమో మరో రెండు ఎక్కువే లాగించాను.

''మీరిలా అతిగా తినేసి బొజ్జ పెంచేసుకోండి. ఇంక నా బొంద డైటింగ్ అని పేరు కూడా ఎందుకు? భగవంతుడి దయవల్ల ఇప్పటివరకూ మగరు అలాంటిది రాలేదు. చేతులు కాల్చుకోవద్దండీ అంటే ఆకులేవి అనే రకం. దొరికారు నా ప్రాణానికి'' అరవింద విసుగును గమనించి మాట మార్చాను.

''అన్నట్లు నీ వెు ందటి రోజు ఉద్యోగం ఎలా ఉందోయ్?'' అడిగాను ఆసక్తి కనబరుస్తూ.

అరవింద బెస్ట్ యాక్ట్రస్ అవార్డు కొట్టిన నటిలా చెప్పసాగింది.

''వెళ్లానాండీ! ఎంత బాగా రిసీవ్ చేసుకున్నారని. వెళ్లిన వెంటనే తన ఏసి ఛాంబర్లో కూర్చోమన్నాడు తన కెదురుగా. వెంటనే కూల్‌డ్రింక్ తెప్పించి ఇచ్చాడు. తరువాత ఒక్కొక్క టీచర్ వచ్చి గుడ్‌మార్నింగ్ చెప్పి వెళ్లారు.

తరువాత ప్రేయర్ జరిగింది. ప్రేయర్లో నన్ను పిల్లలకు, స్టాఫ్‌కు పరిచయం చేసారు. నన్ను చూసి అందరూ ఒకరినొకరుచూసి నవ్వుకున్నారు. ఎందుకో నాకు అర్థం కాలేదు. తరువాత నన్ను క్లాస్ చెప్పమన్నారు. తొమ్మిదవ తరగతి తెలుగు పాఠం చెప్పాను. పద్య భాగం. నేను చెబుతున్నంతసేపూ ఆ ప్రిన్సిపాల్, ఒక సూపర్‌వైజర్, ఆయన పర్సనల్ అసిస్టెంట్, అంతక్రితం ఆ క్లాసుకు తెలుగు చెప్పిన టీచర్ అంతా అక్కడే ఉన్నారు.

లెసన్ అయ్యాక అంతా ఇంప్రెస్ అయినట్టే కనిపించారు. నేను లెసన్ చెప్పడం అంతా క్లోజ్‌డ్ సర్క్యూట్ టీవీ ద్వారా ప్రతి క్లాసు వారూ చూశారుట.

పిల్లలు కూడా ఆ పాత మేడమ్ ముందే ''మీరు చాలా బాగా చెప్పారు మేడం'' అనేసారు. ఆవిడ ఏమీ పట్టనట్టు కూర్చుంది. ఆ తరువాత పద్ధతి మాత్రం నాకు నచ్చలేదు.

''ఏమైందేమిటి?'' అడిగాను నేను.

''పిల్లలముందే నన్ను ఎవరికి తోచిన ప్రశ్న వారు అడగడం మొదలెట్టారు. నజభజజజర ఏ పద్య పాదం? దాని లక్షణాలన్నీ అప్పగించమని ఒకరు, తెలుగు భాషలో ఆ,ఈ,ఊలను త్రికములు అన్నారుకదా. వాటినే ఎందుకు అనవలసి వచ్చింది? అని మరొకరు, అలంకారాలు వాడేటప్పుడు ఏ ఏ అలంకారాలు ఏ సందర్భంలో వాడతారు, ఆ సందర్భంలో ఆ అలంకారమే ఎందుకు వాడవలసి వచ్చింది? ఆ పాఠ్యగ్రంథంలో వున్న మొత్తం కవులందరి పేర్లు, వారి ఇతర రచనలు ఒక్కటేమిటి అడగని ప్రశ్న లేదనుకోండి.''

''మరి అన్నీ చెప్పావా?''

''అన్నిటికీ కలిపి ఒకే సమాధానం చెప్పాను.''

''ఏమని?''

''నేను ఏమీ ప్రిపేర్ అయి రాలేదని. అలా అడుగుతారని తెలిస్తే అన్నీ ప్రిపేర్ అయి వచ్చేదాన్నని. దానికి ఆ ముసలి సూపర్‌వైజర్ గంటుపెట్టిన ముఖంతో అనేశాడు-

''టీచర్ అంటే అప్ టు డేట్ నాలెడ్జి ఉండాలమ్మా. లేకపోతే పిల్లల ముందు లోకువ అయిపోతారు మీరే.''

''చూడండి సార్! నాకు తెలిసినంతవరకూ చెబు

తాను. లేకపోతే మరుసటిరోజు రిఫర్ చేసివచ్చి చెబుతాను అంటానే తప్ప నేనే సర్వసమర్థురాలిని, అన్నీ నాకే తెలుసు అనుకునే మూర్ఖురాలిని మాత్రం కాదు'' కుండబద్దలు కొట్టినట్టు చెప్పాను. వాడు తక్కున నోరు మూసేసాడు.

"జీతం ఎంత ఇస్తానన్నాడు?''

"నేను మాత్రం మూడువేలు అని అప్లికేషన్‌లో వ్రాసాను. వాడు ఎంత ఇస్తే మనకెందుకండీ. మనకు డబ్బుకు లోటు ఉండికాదు కదా అక్కడ చేరింది.''

"సో! నీ మొదటిరోజు ఉద్యోగం చాలా బాగుందంటావు!''

"రియల్లీ సో హేపీ. ఇదంతా మీ సహకారం వల్ల. నా ముచ్చట తీర్చారు. భరించువాడు భర్త అని ఎవరన్నారోగానీ ఆ పదానికి మీరు ఖచ్చితంగా సరిపోతారు'' అంది నా మెడ చుట్టూ రెండు చేతులు వేస్తూ.

"నీకేనా? ఇంకెవరికైనానా?'' కొంటెగా నవ్వుతూ అన్నాను.

"మీకా అవకాశం నేను ఇస్తానా?'' శృతి కలిపింది అరవింద.

***

ఆ రోజు శనివారం.

సాయంత్రం ఫస్ట్‌షో పిక్చర్‌కు వెళ్దామని ఆశతో ఇంటికి వచ్చిన నేను హాల్లో అడుగు పెట్టేసరికి హతాశుడినయ్యాను.

సోఫాలో సర్వమూ కోల్పోయిన దానిలా తల వెనక్కు వాల్చి కనులు మూసుకున్న అరవింద కళ్ల నుండి అశ్రుధారలు ధారాపాతంగా స్రవిస్తున్నాయి. ముక్కూ, చెక్కిళ్ళు బాగా ఎర్రబడి చిదిమితే రక్తం చిందేటంత నిగారింపుగా ఉన్నాయి అసలే పచ్చటి మనిషేమో... చాలా సేపటినుంచే ఏడుస్తున్నట్లుంది. నా అలికిడి విని కళ్లు తెరిచింది.

లేస్తూనే "ఏమండీ'' అంటూ బేలగా నా చేతుల్లో వాలి బావురుమంది.

ఆమె తల మీదుగా వీపు నిమురుతూ అయిదు నిముషాలపాటు అలాగే ఉండిపోయాను.

ఎవ్వరైనా ఏడుస్తుంటే నేను ఆపను. దానివల్ల కలిగే రెండు ప్రయోజనాలవల్ల. ఒకటి కళ్లల్లో మాలిన్యాలన్నీ కన్నీళ్ళ రూపంలో బయటకు పోయి కళ్ళు స్వచ్ఛంగా కనిపించడం, మనసులోని బాధ తీరిపోవడంవల్ల దూదిపింజలా మనసు తేలికగా, హాయిగా అనిపించడం రెండోది.

ఆ తరువాత ఆమెను నా నుంచి విడదీస్తూ అడిగాను "ఇలా కూర్చో'' అంటూ సోఫాలో కూర్చోబెట్టి తన కొంగుతో కళ్ళు తుడిచాను. "ఇప్పుడు చెప్పు. ఏం జరిగింది?''

నందివర్ధనపు పువ్వులాంటి ఆమె కళ్ళు గరుడవర్ధన పువ్వులంత వెడల్పయ్యాయి.

"నేను ఉద్యోగం మానేసాను. నా ముచ్చట మూణ్ణాళ్ళ ముచ్చట అయిపోయింది'' అరవింద మామూలుగానే అన్నా చివర వణికింది.

"అరూ! వాడు నిన్నేమైనా అన్నాడా? వెళ్లి కడిగేసి వస్తాను వెధవని'' అంటూ ఒక్క ఉదుటున లేచాను.

అరవింద కంట నీరు పెట్టడం నాకు ఇష్టం ఉండదు. అరవింద నా చేయి పట్టి ఆపింది.

"ఏమైంది అరూ!''

"మీరు చెప్పిన సత్యాలు అనుభవాలయ్యాయి'' నా కళ్లల్లోకి చూడలేనట్లుగా తలదించుకుంటూ అంది.

"చూడు మనసులో బాధ చెప్పుకుంటే తీరుతుంది. నా మాట వినకుండా నువ్వు కాన్వెంటుకు వెళ్లినందుకు ఇన్‌ఫీరియారిటీతో బాధ పడుతున్నావు.

కానీ నీలో నువ్వు మదనపడుతుంటే నన్ను మరింత బాధపెట్టిన దానివవుతావు. అది మరచిపోకు.''


"ఏమీ లేదండీ. మన పిల్లలు ఆ కాన్వెంట్‌లో చదివినప్పుడు నేను పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పని చేసాను కదా. అప్పట్లో నేను ఏ మాట మాట్లాడినా వేదవాక్కులా భావించి అమలు జరిపేవాడతను.

'మీరు మా కాన్వెంట్‌లో ఈ హోదాలో ఉంటూనే గౌరవమైన టీచరుగా పని చేస్తే మా కాన్వెంట్‌కే గర్వకారణం' అన్నాడు.

ఈ వేళ ఇంతగా అవమానిస్తాడని కలనైనా ఊహించలేదు. వాడు కేవలం అమాయకులైన తల్లిదండ్రులకు పిల్లల భవిష్యత్తును అద్దాలలోంచి చూపించి భ్రమింపజేసి డబ్బులు గుంజే రక్తపిశాచి. వాడు దేశానికి అందించేది భావి భారత పౌరుల్ని కాదు. ర్యాంకుల రేసుల్లో ఎప్పుడూ ముందు ఉండడం కోసం అవసరమైతే పిల్లల్ని డ్రగ్ ఎడిక్ట్ చేయడానికైనా వెనుకాడని డ్రాకులా అని ఎవరో చెప్పగా విన్నాను. అది ఎంతవరకు నిజమో తెలియదు. అయినా అవన్నీ మనకు అనవసరం.

ఆ రోజు నన్ను రిసీవ్ చేసుకున్నట్లుగానే ఈవేళ ఒకావిడను రిసీవ్ చేసుకున్నాడు. ఆ రోజు నేను కూర్చుని ఉండగా టీచర్స్ వచ్చి వన్ బై వన్ గుడ్ మార్నింగ్

## డిటెక్టివ్ విమానాలు




అడ్డూ అదుపూ లేకుండా నేరాలు జరిగే బ్రెజిల్‌లోని రెడో నగరంలోని పోలీసులు ఏం చేయాలో తోచక విమానం ద్వారా నేరస్థుల్ని పట్టుకుంటున్నారట. 24 గంటలూ ఈ విమానం తిరుగుతూనే వుంటుందిట. నగరానికి చెడ్డపేరు వస్తుందన్న కారణంగానే వీరు ఖర్చుకు కూడా వెనుకాడడం లేదుట. ఈ విమానం ఓ చిన్నసైజు సూట్‌లా వుంటుందని, ఇద్దరు వ్యక్తులు ఉండే కేబిన్ వుంటుందని, అందులో నుండి నేరస్థుల్ని చూస్తూ పట్టుకోవచ్చని చెప్తున్నారు. పవర్‌ఫుల్ కెమేరాలు దీనిలో ఫిక్స్ చేయడంవలన దొంగల్ని ఇట్టే పట్టేస్తారుట. వెహికిల్స్ దొంగతనం చేసే వ్యక్తుల్ని సైతం వీరు పట్టుకుంటున్నారట. పైనుండి చూస్తే వెహికిల్‌కి ఉండే నెంబర్ ప్లేట్స్ కూడా వీరు క్లియర్‌గా చూడగలరట. దీని కోసం నెలకు రెండులక్షల డాలర్లు ప్రభుత్వానికి ఖర్చవుతాయట.

## ఎలిఫెంట్ మ్యూజిక్


ఎలిఫెంట్ మ్యూజిక్ ఏమిటా అని ఆశ్చర్యపోతున్నారా? బ్యాంకాక్‌లోని ఓ నగరంలో రిచర్డ్ అనే మావటివాడు తన 20 ఏనుగులతో మ్యూజిక్ వాయించడం ప్రాక్టీస్ చేయించాడు. చేయించినవాడు ఊరుకోకుండా ఆ మ్యూజిక్‌ని క్యాసెట్స్‌గా, సీడీలుగా రిలీజ్ చేసి వదిలాడు. న్యూయార్క్, పారిస్‌లోని ప్రజలు ఆ సీడీలు విని ముచ్చటపడి తెగ సంతోషిస్తున్నారుట. అందరూ మెచ్చుకుంటే ఎవరికైనా హేపీనే కదండీ. అందుకే అత్యంత ఉత్సాహంతో రెండవ సీడీని క్రిస్మస్‌లోగా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాడుట. ఆ ఏనుగులు వాయించే వాద్య పరికరాలు మనం వాయించే పరికరాల్లా ఉండడం మరో విశేషం. అయితే ఇవి అమ్మగా వచ్చిన డబ్బును మాత్రం ఏనుగుల సంక్షేమానికే వినియోగించాలని అతను డిసైడయ్యాడట.

- ప్రియ



## చిరకాల వాంఛ

వెండితెర చుట్టూ ఎన్నో ఆశలు



అల్లుకుంటాయి. సినిమాల్లో ఎన్ని పాత్రలు చేసినా తమకున్న చిరకాల వాంఛ ఎప్పుడు నెరవేరుతుందా అని ఎదురుచూస్తుంటారు. లిమ్కా లేడీ రవీనాటాండన్ తాజా చిత్రం 'ప్రొడక్షన్ నెంబర్-1'తో తన కల నిజం కాబోతోందని ఆనందంగా చెబుతోంది. వినోద్‌ఖన్నా నిర్మిస్తున్న ఈ కొత్త చిత్రంలో రవీనా కీలకమైన పాత్రని పోషిస్తోంది. దేబు దియోడర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రవీనా కొత్తగెటప్‌లో కనిపించనుంది. అన్నట్టు ఈ సినిమాలో రవీనా లాయర్ పాత్రని పోషిస్తోంది.

- రాజా

చెబుతున్నట్లుగానే నేనూ ఈ వారంరోజులుగా చెబుతూ వస్తున్నాను. నేనలా గుడ్‌మార్నింగ్ చెప్పిన వెంటనే "మేడమ్! మీరు నైన్త్ క్లాసును రెడీ చేయండి. ఈమె తెలుగు డిమాన్‌స్ట్రేషన్ లెసని స్తారు" అని "ఇక మీరు వెళ్ళవచ్చు" అన్నాడు.

నేను ఒక్క క్షణం ఆగి "నైన్త్ నేను డీల్ చేస్తున్నాను కదండీ! మళ్లీ కొత్త టీచరు అవసరం ఏమొచ్చింది?" అని అడిగాను.

"ప్లీజ్ డూ వాటయ్ సే" అని పళ్ళు బిగువున అరిచాడు.

అంతే నాలో మొం డితనం రెట్టింపు అయింది.

"చూడండి సార్! నామీద మీకేదయినా కంప్లయింట్ వచ్చి వుంటే చెప్పండి. ఆ లోపాన్ని సరి చేసుకుని పనిచేస్తాను. లేదా పిల్లలుగాని, నా కొలీగ్స్‌గానీ నా ప్రవర్తనపట్ల ఏమైనా అభ్యంతరం తెలిపితే చెప్పండి" అని ఇంకా చెప్పబోతుంటే అతను ఆవిడ ముందే నామీద అరిచేసాడు.

"ఏంటండీ! ఏమనుకుంటున్నారు మీరు? అయాం ది హోల్ అండ్ సోల్ డైరెక్టర్ ఆఫ్ దిస్ ఇన్‌స్టిట్యూషన్.

నిన్నగాక మొన్న చేరారు. అప్పుడే ఎడ్మినిస్ట్రేషన్ని ఎదిరించి మాట్లాడే స్థాయికి ఎదిగిపోయారా? మీరలా ఎదుగుతుంటే మేము చూస్తూ వూరుకుంటామనుకున్నారా ఏం? తెలుగులో మీరేమైనా ఆమెలా ఎంఏ చేసారా? స్పెషలైజేషన్ చేశారా? అసలు ఇంటర్‌వ్యూ నాడే మీ పద్ధతి నాకు నచ్చలేదు.

అరె పోనీలే గతంలో 'మీ స్కూలులో నేను పని చేస్తున్నానని తెలిస్తే పదిమందిలో గర్వంగా వుంటుంది' అన్నారని ఒప్పుకున్నాను. పిల్లలు అడిగిన ప్రశ్నలకు ఇంటర్‌వ్యూలోనే సమాధానం చెప్పలేకపోయారు మీరు. ఇప్పుడు నన్ను నిలదీస్తారేంటి? వెళ్లి చెప్పిన పని చేయండి" అన్నాడతను కటువుగా.

నేను ఓర్పుతో అన్నాను-

"అయితే కష్టపడి పిల్లలకు చక్కగా అర్థమయ్యే రీతిలో బోధించే వారు మీకు అక్కర్లేదన్నమాట. కేవలం టెన్త్ పాస యితే చాలు. ప్రొద్దుట నుంచి సాయంత్రం వరకూ ఆరువందల రూపాయలకు మరలు అరిగేలా పనిచేసి అది చాలక మీరు ట్యూషన్ పేరుతో డబ్బులు గుంజి జేబులో వేసుకుంటూ ఆ చాకిరీ కూడా చేసి ఏ రాత్రి పదిగంటికో ఇంటికి చేరే టీచర్లు మీకు కావాలన్నమాట"

అతను విచిత్రంగా కళ్ళు ఎగరేసి అన్నాడు.

"ఓ.. చాలా సమాచారం సేకరించావే. మీరు అసలు క్లాసుకే వెళ్ళవలసిన పనిలేదు. ప్లీజ్ గెట్ అవుటాఫ్ మై ఇన్‌స్టిట్యూషన్" అన్నాడు.

"వెళ్ళక. పొట్ట కోస్తే అక్షరం ముక్క రాని ప్రతివాడు పిల్లలకు అర్థమయ్యేలా చెప్పే కలేజా లేక క్వశ్చన్ బాంకులు, గైడులతో బట్టీ పట్టించే పవిత్రమైన కాన్వెంట్లో పని చేసేటంత గొప్పదాన్ని కాదు నేను. వెళ్తాను. వారానికో టీచరును మార్చి పసిపిల్లల నోట్లో మట్టిని కొట్టే తల్లిదండ్రుల మొహాన డ్రింకులు పోసే నీ సంస్కారానికి జోహార్లు. గుడ్‌బై అని వచ్చేసాను.

అదీ సంగతి! ఇప్పుడు చెప్పండి. నేను చేసింది తప్పంటారా?"

"లేదు అరవింద. కానీ నీలా ఖచ్చితంగా ఉండే వాళ్ళు కాదు వాళ్ళకు కావాల్సింది. చచ్చిపోయిన కళేబరం చుట్టూ కూర్చుని దాని దగ్గరకు ఎవరూ రాకుండా చేసే నక్క కుతంత్రంతో ఈ రోజు వందలాదిమంది తమ బ్రతుకుని ఈడుస్తున్నారు.

నీకు నేనున్నాను కనుక నీ లెక్కిమిటిరా అని వచ్చేశావు. వాడి పాయింట్ ఆఫ్ వ్యూలో వాడూ కరక్టే.

అలా బ్రతకలేకపోతే వాడు లక్షలు సంపాదించలేడు. సందులకి సందులు కొనలేడు. పైగా నీలాంటి వాళ్ళు అక్కడ ఉంటే వాడి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది.

ఏది ఏమైనా నీ ముచ్చట తీరింది. అది మంచిగా పూర్తయితే బాగుండేది. ఇప్పటికైనా మించిపోయింది లేదు. మనకు పైసలు వద్దు. నిజంగా నీకు చదువు చెప్పాలని ఉంటే వీధిలో చిన్నపిల్లలందరినీ చేరదీయి. చక్కని చదువు చెప్పు. 2005 నాటికి 95 శాతం అక్షరాస్యత సాధించాలన్నది మన ముఖ్యమంత్రిగారి ఆలోచన. దానికి నీవంతు కృషి చేయి. ఆ అక్షర యజ్ఞంలో పాలు పంచుకున్న తృప్తి మనకు చాలు. ఏమంటావు?" అనునయంగా అన్నాను.

"మీరు భర్తగా దొరకడం నా అదృష్టం అంటాను. మీమాట మీరి గడప దాటినందుకు నన్ను క్షమించండి" అంది నా గుండెలపై వాలుతూ.

"లేటయినా ఫర్వాలేదు. నీకిష్టమైతే పిక్చరుకు వెళ్దాం. లేదంటే కోవెలకెళ్లి వద్దాం. త్వరగా స్నానం చేసి రెడీ అవు" అన్నాను.

ఆమె ఎంత తేరుకున్నదీ హుషారుగా లేచి ఒక్క గెంతులో నా ఎదుట నుంచి మాయమవడం చూస్తూనే హాయిగా సోఫాలో వెనక్కువాలి కళ్ళు మూసుకున్నాను నేను!

★

